TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక


తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 29 22-6-2025 ఆదివారం పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, M Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagir

# యోగా.. ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి!



## కోట్లాది మంది జీవనశైలిలో అంతర్భాగం

- *175కు పైగా దేశాల్లో కార్యక్రమం నిర్వహణ*
- *యోగాంధ్రలో 2కోట్ల మందికి పైగా భాగస్వామ్యం*
- *ఇది వికసిత్ భారత్‌కు స్ఫూర్తి: ప్రధాని మోదీ*
- *ఏపీ సీఎం బాబు, పవన్, లోకేశ్‌కు ప్రశంసలు యోగాంధ్రలో రెండు గిన్నిస్ రికార్డులు*
- *మంత్రి లోకేశ్‌కు రికార్డు పత్రాల అందజేత*

మిగతా 2లో...



# విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణ దిక్సూచీ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- అందుకు సిద్ధమవుతున్న ప్రణాళికలు
- విద్యుత్ ఉద్యోగులకు రెండు శాతం డీఏ పెంపు
- 71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం
- ప్రతి నెలా రూ.11.193 కోట్లు ప్రభుత్వంపై భారం
- భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం కావాలి
- డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్,(సందేశం టైమ్స్) జూన్ 21: తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో దేశానికి దిక్సూచి కావాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతోందని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజాభవన్‌లో శనివారం విద్యుత్ ఉద్యోగులకు డీఏ ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.
ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు , పెన్షనర్లకు 1.944 శాతానికి డీఏని పెంచినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

మిగతా 2లో...

# సింగరేణి నుంచి రాష్ట్రంలోనే తొలి పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ !



2 లో

(సందేశం టైమ్స్) జూన్ 21: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సింగరేణి కాలరీస్ కంపెనీ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. రామగుండం–1 ఏరియాలోని మూతపడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో ఏర్పడిన నీటి సంపును ఆధారంగా 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తొలి అడుగు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి స్థాయి ప్రాజెక్ట్ నివేదిక తయారీకి ప్రభుత్వ రంగ సంస్థ అయిన వైఆపోస్ లిమిటెడ్‌కు బాధ్యత అప్పగించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ విషయాన్ని సీఎండీ ఎన్. బలరామ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఇటువంటి ప్రాజెక్టును మొదటిసారిగా చేపట్టడం గర్వకారణమని, ఇది ప్రయోగాత్మకంగా విజయవంతమయ్యే అవకాశముందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది సాధారణ జలవిద్యుత్ ప్రాజెక్టుల తరహాలో పనిచేస్తుంది.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

## మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్, (సందేశం టైమ్స్) జూన్ 21: ప్రతి రోజూ యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో యోగా డే వేడుకలను ఆయుష్, ఆరోగ్యశాఖ సంయుక్తంగా శనివారం ఘనంగా నిర్వహించాయి. ఈ అధికారిక కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్పోర్ట్స్ మినిస్టర్ వాకిటి శ్రీహరి , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు ఇతర ప్రముఖులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఐదు వేల మంది విద్యార్థులు, యువకులు, యోగా సాధకులు పాల్గొని యోగాసనాలు వేశారు.
ప్రపంచానికి భారత దేశం అందించిన గొప్ప వరం
ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని మంత్రి రాజనర్సింహ అన్నారు. ప్రపంచానికి ఈ వరాన్ని అందించిన గురువు, మహర్షి పతంజలి ని ఈ సందర్భంగా మనందరం స్మరించుకోవాలని అన్నారు. పతంజలి అందించిన అష్టాంగ యోగ విద్యలే, ప్రస్తుత యోగాకు ప్రాణాధారమని, యోగా అనేది కేవలం వ్యాయామానికి సంబంధించినది కాదని శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసే అద్భుతమైన సాధనమని వివరించారు. ప్రస్తుతమున్న ఉరుకుల పరుగుల జీవన శైలితో బీపీ, షుగర్, కేన్సర్లు, కిడ్నీ సమస్యలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని, కోట్లు సంపాదించే వారికి కూడా ప్రశాంతత ఉండడం లేదని, ఇటువంటి సమస్యలన్నింటికీ యోగా చక్కని పరిష్కార మార్గం చూపుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.630 యోగా గురువుల నియమించిన ప్రభుత్వంయోగాను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 630 మంది యోగా గురువుల ను నియమించినట్లు, మరో 264 మంది యోగా గురువుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. హెల్త్ సబ్‌సెంటర్లలో రోజూ ఉదయం యోగా క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది కాలంలో కొత్తగా ఐదు లక్షల మందికి యోగా నేర్పించామన్నారు. అన్ని విద్యా సంస్థల్లో యోగా నేర్పించేలా ప్రోత్సహిస్తున్నామని, నేచురోపతి, యోగిక్ సైన్సెస్‌లో పీజీ కోర్సును అందుబాటులోకి తీసుకొస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల ద్వారా ప్రజలకు యోగాను చేరువ చేస్తామని హామీ ఇచ్చారు.

# మంత్రిగా అడ్లూరి బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్,(సందేశం టైమ్స్) జూన్ 21 : ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ సచివాలయంలో శనివారం సర్వమత ప్రార్థనల అనంతరం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన దస్త్రాలపై తొలి సంతకం చేశారు. దివ్యాంగుల స్వయం ఉపాధి యూనిట్లకు రూ.5 కోట్లు మంజూరు చేశారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలకు రూ.3.55 కోట్ల రివాల్వింగ్ ఫండ్ విడుదలకు ఆమోదం తెలిపారు. అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి ఎస్సీ లబ్ధిదారుల సంఖ్య 210 నుంచి 500కి పెంచారు. గిరిజన విద్యా సంస్థల మరమ్మతులకు రూ.79.61 కోట్లు, గిరిజన మినీ గురుకులాల నిర్వహణకు రూ.17.18 కోట్లు, మేడారం జాతర మిగిలిన పనులకు రూ.44.5 కోట్లు మంజూరు చేశారు.

# ఇది కేడీల.. బేడీల రాజ్యం: హరీశ్



2 లో

జిన్నారం,(సందేశం టైమ్స్)జూన్ 21:జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుబంధు నిధుల కోసం రైతుల ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరువు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి రెండు లక్షల ఎకరాలకు రైతుబంధును ప్రభుత్వం ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. పటాన్చెరువు రైతులు చేసిన పాపం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏతులకు పోయి పదికి పదిహేను ఇస్తాను అని కోతలు కోసిన ఏతుల రాయుడు నేడు రైతుబంధును ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబట్టారు.ఆనాడు కెసిఆర్ హయాంలో రైతులకు వరినాట్ల సమయంలో రైతుబంధును ఇస్తే నేడు ఓట్ల సమయంలో ఇచ్చే విధంగా రేవంత్ పాలన సాగుతుందన్నారు.

# యోగా.. ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి!

విశాఖపట్నం,(సందేశం టైమ్స్) జూన్ 21: 'ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి యోగాకు ఉంది. అందుకే ఈరోజు 175కు పైగా దేశాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ యోగా దినోత్సవం మానవాళికి యోగా 2.0 ప్రారంభాన్ని సూచిస్తుందని తెలిపారు. విశాఖపట్నంలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి (యోగాంధ్ర) ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' నిర్వహించాలని పదేళ్ల క్రితం తాను ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదిస్తే అనేక దేశాలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు. యోగా అంటే వ్యాయామం ఒక్కటే కాదని, అందరినీ ఏకం చేస్తే శక్తి అని అభివర్ణించారు. కోట్లాది మంది జీవనశైలిలో యోగా అంతర్భాగంగా మారిందని చెప్పారు. అంధులు బ్రెయిలీలో యోగా గ్రంథాలు చదువుతున్నారని, సైంటిస్టులు అంతరిక్షంలో కూడా యోగా సాధన చేస్తున్నారని, ఇవన్నీ యోగా ఫలితాలేనని గర్వంగా ప్రకటించారు. యోగా ఒలింపియాడ్లలో గ్రామీణులు కూడా పాల్గొంటున్నారంటే అది ఎంతవరకు విస్తరించిందో అర్థం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రకృతి, ప్రగతి కలగలిపిన నగరమని ప్రధాని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారంటూ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యా ణ్, మంత్రి లోకేశ్‌ను వేదికపై నుంచే అభినందించారు.

యోగా నిజమైన సామాజిక వేడుక అని, దీనిని సమాజంలో ప్రతి ఒక్కరికీ ఎలా చేర్చవచ్చో చేతల్లో నిరూపించారని ప్రశంసించారు. యోగాతో ప్రశాంతత వస్తుందని, అది ప్రపంచ విధానంగా మారుతుందని, శాంతిని కోరుకుంటుందని అభిలషించారు. ఈరోజు 2కోట్ల మందికి పైగా ప్రజలు యోగాంధ్రలో భాగస్వాములయ్యారని, ఇది వికసిత్ భారత్‌కు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు దేనినైనా మనస్ఫూర్తిగా కోరుకుంటే ఆ లక్ష్యాన్ని సాధించడం ఆసాధ్యం కాదని యోగాంధ్ర నిరూపించిందన్నారు. విశాఖ నగరమంతటా యోగాంధ్రలో పాల్గొనాలనే ప్రజల ఉత్సాహం, వారి ప్రోత్సాహం ప్రస్ఫుటంగా కనిపించిదని ప్రధాని పేర్కొన్నారు. ఈ 11వ యోగా దినోత్సవానికి 'ఒక భూమి.. ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే నినాదం తీసుకున్నామని, ఇది లోతైన సత్యాన్ని ప్రబోధిస్తుందని తెలిపారు. ఎవరూ ఒంటరి వ్యక్తులు కారని, ప్రకృతిలో అంతర్భాగమని విశ్లేషించారు. యోగా ప్రారంభ దశలో సొంత ఆరోగ్యం, శ్రేయస్సు చూసుకుంటారని, ఆ తరువాత పర్యావరణం, సమాజం గురించి ఆలోచిస్తారని అదే అందులో గొప్పతనమని వివరించారు. ప్రజలకు ప్రధాని యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



పినపాక(సందేశం టైమ్స్)జూన్ 21: : భద్రాద్రి జిల్లా పినపాక నియోజకవర్గం పరిధి ఆళ్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరికం బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శనివారం కస్తూర్బా బాలికల పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవం, ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ, లబ్ధిదారులకు అధికార ధ్రువపత్రాలు అందజేసి, మండల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. తొలుత పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభంతో పాటు పలు కార్యక్రమాలు చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన దిగ్విజయంగా ముగించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పివో రాహుల్, సీఈవో నాగలక్ష్మి, డీఆర్డిఏ ఏఈ రవి, మండల ఎంపీడీవో ధీరావత్ శ్రీను, ఏఐసీసీ నెంబర్, బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, మండల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనరసయ్య, కాంగ్రెస్ కో ప్రచార కమిటీ సభ్యులు వాసం శ్రీకాంత్, మండల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, వార్డు సభ్యులు, యువత, తదితరులు పాల్గొన్నారు. పర్యటనలు ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పి చంద్రబాను, సీఐ సురేష్, ఎస్ఐ సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది గట్టు బందోబస్తు నిర్వహించారు.

# ఇది కేడీల.. బేడీల రాజ్యం: హరీశ్

కరోనా కష్టకాలంలో సైతం ఎమ్మెల్యేల జీతాలను బందు చేసి రైతులకు సహాయం అందించిన ఘనత కేసీఆర్ దని గుర్తు చేశారు. నాడు రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న కోతల ప్రభుత్వం ఇంతవరకు దాని ఊసే లేదని గుర్తు చేశారు. రైతు చనిపోతే పది రోజుల్లో వారి కుటుంబానికి రైతు భీమా ద్వారా పది లక్షల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. దేవుళ్ళపై ఒట్టు పెట్టి మాట తప్పిన ఘనత ఎగవేతల రాయుడు రేవంత్ దే అన్నారు. లగచర్ల రైతుల భూముల హక్కులకై పోరాటం చేస్తే వారి చేతులకు బేడీలను వేసిన ఘనత ఎగవేతల రేవంత్ కి దక్కిందన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతులకు బేడీలు వేసి రాష్ట్ర పరువును బజారులో వేసిన ఘనత రేవంత్ దేనని, ఫీజు రీయంబర్స్ మెంట్, కరెంటు కోతలు, తులం బంగారం, మహిళలకు రూ. 2500, వృద్ధులకు 4000 పింఛన్, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని కోతలే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో అలజడి సృష్టించి రియల్ ఎస్టేట్  వ్యాపారాన్ని నేలకూల్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆనాడు ప్రతి గ్రామానికి వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లను ఇచ్చిన ఘనత కెసిఆర్ దని గుర్తు చేశారు. నేడు ఇచ్చిన ట్రాక్టర్ కు డీజిల్ పోయలేని స్థితిలో గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయని, దీనికి కారణం రేవంత్ అసమర్ధ పాలన అన్నారు.పాలన చేతకాక ప్రతిపక్షాలపై తన అక్కసును తీర్చుకోవడం సరైన పద్ధతి కాదని గుర్తు చేశారు. ప్రతిపక్షాలపై తప్పులను ఎత్తిచూపడం తప్ప పాలన సోయి లేకుండా గాడి తప్పుతుందని ఆయన అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం రైతులకు రైతుబంధును ఇచ్చేవరకు పోరాటం చేస్తామని, ఇది ఆరంభం మాత్రమేనని ఆయన అన్నారు. లేనియెడల కలెక్టరేట్, ఓఆర్ఆర్ ను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. పోరాటం తమకేమీ కొత్త కాదని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తట్టుకునే దమ్ము ధైర్యం తమకు ఉందన్నారు. రేవంత్ పాలనలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్న పాడి కౌశిక్ రెడ్డి  ని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే చింత లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, సోమిరెడ్డి, అంజయ్య యాదవ్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రకాశం చారి, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నుంచి రాష్ట్రంలోనే తొలి పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ !

పగటిపూట సోలార్ విద్యుత్తుతో నీటిని పైభాగంలో నిర్మించే రిజర్వాయర్‌లోకి పంపించి, రాత్రివేళ దానిని కిందికి పంపిస్తూ మధ్యలో టర్బైన్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. మేడిపల్లిలో ఇప్పటికే 157 మీటర్ల లోతు కలిగిన నీటి సంపు ఉండటంతో, అదే ప్రదేశాన్ని ప్రాజెక్టు కోసం ఎంపిక చేశారు. ఉపరితలంపై 2,350 మీటర్ల పొడవుతో, 23 మీటర్ల లోతులో భారీ రిజర్వాయర్ నిర్మించనున్నారు.

ప్రాజెక్ట్ ఖర్చు దాదాపు ?3,000 కోట్లుగా అంచనా వేయబడుతోంది. అయినప్పటికీ, ఇది సింగరేణికి 40 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయ వనరిగా నిలవనుందని సంస్థ భావిస్తోంది. డిపిఆర్ పూర్తైన వెంటనే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలవనున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థకు చెందిన ఉన్నతాధికారులు – డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ కే. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పరిశుభ్రమైన, పునరుత్పాదక విద్యుత్తు విభాగంలో ఒక పెద్ద అడుగుగా ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చూస్తోంది.

# విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణ దిక్సూచీ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

16.018% శాతానికి చేరిన డీఏ

భట్టి విక్రమార్క మాట్లాడుతూ. ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల  తో పాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న డీఏ ను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఏతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని చెప్పారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

రెండు వేల మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగింది

భట్టి విక్రమార్క మాట్లాడుతూ మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యమైందన్నారు. 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా, 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుందని అన్నారు.

మరో ఐదేళ్లలో 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్

రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడ నుందని భట్టి అంచనా వేశారు. 2034-35 నాటికి 33, 773 మెగావాట్ల డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ (%షెవత్‌తీఖ్రీ స్త్రశీజవతీఅఎవత్ ఖస్త్రవఅఎం%) నివేదిక ఇచ్చిందని వివరించారు. భవిష్యత్తు డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటి నుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 తీసుకువచ్చి 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సీఎం (%ణవజూబ్ఎ జవీ%) అభివర్ణించారు. కార్యక్రమంలో జెన్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, 1104 యూనియన్ నేత సాయిబాబా, 327 యూనియన్ నాయకులు శ్రీధర్ , పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, టీఆర్‌వీకేఎస్ యూనియన్ నాయకులు కరెంటు రావు తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డికి బేయిల్ మంజూరు !

(సందేశం టైమ్స్) జూన్ 21: హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా కాజిపేట కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కొద్దిసేపటి క్రితమే కోర్టు ఈ నిర్ణయం వెలువరించింది.ఇందుకు ముందు, కౌశిక్ రెడ్డిని పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసి, వరంగల్‌కు తరలించారు. ఆయనపై గ్రానైట్ వ్యాపారి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయగా.. 14 రోజుల రిమాండ్‌కు కోర్టు పంపింది.తాజాగా కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయగా కౌశిక్ రెడ్డి త్వరలో జైలు నుండి విడుదలయ్యే అవకాశం ఉంది.

# గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ :(సందేశం టైమ్స్)జూన్ 21: శనివారం తెల్లవారుజామున గచ్చిబౌలి స్టేడియం లో ఘనంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలను ఆయుష్, ఆరోగ్యశాఖ ఘనంగా నిర్వహించాయి. ఈ అధికారిక కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్పోర్ట్స్ మినిస్టర్ వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు ఇతర ప్రముఖులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే 5వేల మంది విద్యార్థులు, యువకులు, యోగా సాధకులు ఈ యోగా డే కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు.

# 88 గ్రామాల్లో 'పీఎంజుగా' సర్వే

## కొత్తూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో చిన్నబాబు



కొత్తూరు,(సందేశం టైమ్స్) జూన్ 21: సీతంపేట ఐటీడీఏ పరిధిలోని రెండు జిల్లాల పరిధిలో 88 గిరిజన గ్రామాల్లో పీఎంజుగా సర్వే చేపడుతున్నామని, ఈ సర్వే గిరిజనుల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. అల్తి పంచాయతీ తామరగూడలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్వతీపురం మన్యం జిల్లాలో 54, శ్రీకాకుళం జిల్లాలో 34 గిరిజన గ్రామాలను ఈ సర్వేకు ఎంపిక చేశారన్నారు. గ్రామాల్లో సర్వే చేపట్టి సమస్యలను గుర్తించడం ద్వారా వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. ప్రభుత్వ పథకాలు సజావుగా పొందేందుకు ఈ సర్వే ప్రామాణికంగా మారనుందన్నారు. ఇంటింటికీ వెళ్లి వివిధ అంశాలపై సర్వే చేపడతారని, ప్రతి ఒక్కరు సర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ అన్నదొర, ఎంపీడీవో వి.నీరజ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు సులభతరంగా బోధన చేపట్టాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. ఎస్ఎస్మణుగులోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది, పది తరగతుల విద్యార్థులతో మాట్లాడుతూ బో?ధ నపై ఆరా తీశారు. భోజన నిర్వహణ, పరిస రాల పరిశుభ్రతలను పరిశీలించారు. మెనూ నిర్వ హణలో వైఫల్యాలు ఉండకూడదని, పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిం చాలని హెచ్ఎం తర్ర అబ్బాయికి సూచిం చారు. కార్యక్రమంలో వార్డెన్ జీవనరావు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# షాపింగ్ సందడి



- ♦ శ్రీకాకుళంలోని వస్త్రదుకాణంలో కిటకిటలాడుతున్న కొనుగోలుదారులు
- ♦ జిల్లాలో జోరుగా సాగుతున్న వ్యాపారాలు
- ♦ ఎక్కడ చూసినా.. కొనుగోలుదారుల రద్దీ
- ♦ 'తల్లికి వందనం' నిధులు సద్వినియోగించుకునేలా ప్రణాళికలు

శ్రీకాకుళం/నరసన్నపేట,(సందేశం టైమ్స్) జూన్ 21: పండగ సీజన్ మాదిరి జిల్లాలో ఎక్కడ చూసినా మార్కెట్ సందడి కనిపిస్తోంది. వస్త్రదుకాణాలు, పుస్తకాలు, బ్యాగ్‌లు, షూలు, సైకిళ్లు తదితర విక్రయ కేంద్రాలతోపాటు బంగారం షాపులు జనంతో నాలుగు రోజుల నుంచి కిటకిటలాడుతున్నాయి. శ్రీకాకుళంతోపాటు ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస, నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం తదితర ప్రాంతాల్లో షాపులన్నీ కొనుగోలుదారులతో రద్దీగా ఉన్నాయి. ప్రభుత్వం 'తల్లికి వందనం' నిధులు జమ చేయడమే ఇందుకు కారణమని స్పష్టమవుతోంది. ఇటీవల ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సంబంధించి.. వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో 'తల్లికి వందనం' పథకం పేరిట రూ.13వేలు చొప్పున నిధులు జమ చేసిన విషయం తెలిసిందే. ఈ డబ్బులతో అందరూ సంతోషంగా షాపింగ్ చేస్తూ.. తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. వాస్తవానికి జూన్‌లో వ్యాపారాలు డల్‌గా ఉంటాయి. కానీ, సీఎం చంద్రబాబు పుణ్యమా? అని తమ వ్యాపారాలు జోరందుకున్నాయని వ్యాపారులు కూడా సంబరపడుతున్నారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు పడడంతో.. పండగ సీజన్ మాదిరి వ్యాపారాలు సాగుతున్నాయని పేర్కొంటున్నారు. జమ్ము గ్రామానికి చెందిన రావాడ తనూజ నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. జమ్ము నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర దూరంలోని ఉన్న పాఠశాలకు ఆటోలో వెళ్లి వచ్చేది. ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం పథకం కింద తనూజ తల్లి రమణమ్మ బ్యాంకు ఖాతాలో రూ.13వేలు జమ చేసింది. ఆ డబ్బులను సద్వినియోగం చేసేలా తనూజ కోసం ఆమె తల్లిదండ్రులు రమణమ్మ, కృష్ణ సైకిల్ కొనుగోలు చేశారు. రెండు రోజులుగా ఆ సైకిల్‌పైనే పాఠశాలకు వెళ్లి వస్తుండడంతో తనూజలో ఆనందం వ్యక్తమవుతోంది. ఇదే మాదిరి చాలామంది తల్లిదండ్రులు 'తల్లికి వందనం' పథకానికి గుర్తుగా సైకిళ్లు, వెండీ పట్టీలు, కొద్దిపాటి బంగారు ఆభరణాలను కొనుగోలు చేస్తున్నారు.

# తెరచుకున్న జీడి పరిశ్రమలు



## పలాసలోని జీడి పిక్కలు పీలింగ్ చేస్తున్న మహిళా కార్మికులు

## కార్మికుల్లో ఆనందం

పలాస,(సందేశం టైమ్స్) జూన్ 21: పలాస–కాశీబుగ్గలో జీడి పరిశ్రమలు తెరుచుకున్నాయి. జీడిపప్పునకు మార్కెట్ లేకపోవడం, సరకులు పేరుకుపోవడం వంటి కారణాలతో జీడి పరిశ్రమలు 19 రోజులు బంద్ పాటించాయి. పరిశ్రమలు తెరిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని కార్మికసంఘ నాయకులు ఆందోళన నిర్వహించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు యజమానులే అనుకున్న సమయానికి పరిశ్రమలు తెరవడంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. జంట పట్టణాల్లో మొత్తం అన్నీ పరిశ్రమలు తెరిచి ఉపాధి కల్పిస్తున్నట్లు వ్యాపార సంఘ నాయకులు తెలిపారు. పలాస–కాశీబుగ్గలో మొత్తం 250కు పైగా జీడి పరిశ్రమలు ఉండగా 15వేల మందికిపైగా కార్మికులు ఉపాధి పొందుతున్నారు. 19 రోజుల పాటు పరిశ్రమలు బంద్ కావడంతో కార్మికులు వేతనాలు లేక ఇబ్బందులు పడ్డారు. కార్మిక సంఘ నాయకులు.. జీడి వ్యాపారులతో చర్చించినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో ఇటీవల జీడి వ్యాపార సంఘ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కార్మికులు నిరసన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జీడి గింజలకు మార్కెట్ లేకపోవడంతో ఆ ప్రభావం పలాస జీడి మార్కెట్‌పై పడింది. పలాస జీడిపప్పు మన దేశంతో పాటు అరేబియాకు ఎక్కువగా ఎగుమతి అవుతుంటుంది. జీడి పిక్కల ధరలు పెరగడం, పప్పు రేట్లు పతనం కావడంతో అప్పటికే టన్నుల కొద్ది జీడిపప్పు నిల్వలు వ్యాపారులు, బ్రోకర్ల వద్ద ఉండి పోయింది. ఈ నేప?థ్యంలో సామూహికంగా బంద్ పాటిస్తే కొంతవరకూ ఉన్న సరుకులు అమ్ముడవుతాయని వ్యాపారులు భావించారు. అయితే కార్మికుల నుంచి ఒత్తిళ్లు పెరగడంతో పరిశ్రమలు తెరిచారు.

# అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం యోగా



గజపతినగరం (తెలంగాణస్ఫూర్తి)జూన్ 21: యోగాసనాల వలన అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం కలుగుతుందని పాతబగ్గాం మాజీ సర్పంచ్ లెంక చిన్ననాయుడు అన్నారు. శనివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిన్నంనాయుడు ఆధ్వర్యంలో పాతబగ్గాం ప్రభుత్వ హైస్కూల్లో యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కొన్ని నిమిషాల పాటు యోగా చేస్తే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీరాన్ని మనసును బ్యాలెన్స్ చేసే శక్తి యోగాభ్యాసానికి మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువత పప్పల శ్రీను, వసంత, సన్యాసిరావు పాల్గొన్నారు.

# "శ్లోక ది గ్లోబల్ స్కూల్" ఇస్నాపూర్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : 21జూన్ రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం చాలా ఘనంగా జరుపుకున్నాము. శ్రీ కృష్ణవేణి గారు మరియు అకాడమిక్ కో– ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి విద్యార్థులందరికి యోగా సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితిని తక్షణమే మెరుగుపరుస్తుందని, ఇది మీ శరీరానికి ఉత్తేజాన్ని శక్తిని ఇస్తుందని, యోగా చేయడం వలన శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, ఎంతో చక్కగా విద్యార్థులకు యోగ గురించి అర్థమయ్యే విధంగా వివరించారు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో యోగా ఆసనాలు వేయడం జరిగింది.



# యోగతో శరీరక మానసిక ఆరోగ్యం

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కే అశోక్ కుమార్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21జూన్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ కేంద్రంలోని నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారం వట్పల్లి మండల కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యం, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ అంతర్జాతీయ యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ యోగ, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు శరీరక ఆరోగ్యం లభిస్తుందని, యోగ పురాతన ఆధ్యాత్మిక అభ్యాసం అన్ని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మండల హిందూ వాహిని, శాంతి నికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ బస్వరాజు, అనిల్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పట్లోల అరవింద్, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, మండల ఓబిసి మోర్చా, అధ్యక్షులు సంగమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు యాద గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, పాండు, ఆంజనేయులు, మడపతి నాగరాజు, ఇందు వాహిని మండల అధ్యక్షులు బాలాజీ, బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఎంటీఎస్ ఉపాధ్యాయులకు సర్దుబాటు

* గురువులు లేని పాఠశాలలకు ప్రాధాన్యం
* మిగిలిన వారిని క్లస్టరు టీచర్లుగా కేటాయింపు
* సీనియార్టీ జాబితాను విడుదల
* జిల్లాలో 371 మందికి స్థానచలనం



నరసన్నపేట,(సందేశం టైమ్స్)జూన్ 21: కాంట్రాక్ట్ విధానంలో మినిమం టైంస్కేల్ (ఎంటీఎస్)తో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. అవసర ప్రాతిపదికన వీరిని పాఠశాలలకు కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను నిర్దేశిసస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులను ఈ విద్యాసంవత్సరానికి కొనసాగిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బదిలీ అయినా, రిలీవర్ రాక కొందరు ఉపాధ్యాయులు ఆ పాఠశాలల్లోనే విధులు నిర్వహిస్తున్నారు. అటువంటి పాఠశాలల్లో ఎంటీఎస్ ఉపాధ్యాయులను మొదటి ప్రాధాన్యతగా నియమించనున్నారు. జిల్లాలో 371 మంది ఎంటీఎస్ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను విడుదల చేశారు. జిల్లాలో 2008, 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులను గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించారు. అప్పట్లో 400 మందికిపైగా ఉపాధ్యాయులకు కొలువు దక్కగా.. వారిలో ఇప్పటికే కొందరు పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 371 ఎంటీఎస్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరికీ స్థానచలనం కలిగే అవకాశం ఉంది. రెగ్యులర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తయి కొత్తస్థానాల్లో చేరారు. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాలల్లోని ఎంటీఎస్ ఉపాధ్యాయులను అవసరం ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని డీఈవోలకు కమిషనర్ ఆదేశించారు. ఈనెల 20 నాటికి ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కాగా.. విశాఖలో జరిగే ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమానికి పీఎం నరేంద్రమోదీ హాజరకానున్నారు. ఆ కార్యక్రమం ఏర్పాట్లలో విద్యాశాఖ నిమగ్నమైంది. దీంతో ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో ఎంటీఎస్ ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఈనెల 25 నాటికి పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులు సర్దుబాటులో 2008 డీఎస్సీ అభ్యర్థులకు తొలి ప్రాధాన్యమిస్తారు. తర్వాత 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఇస్తారు. అసలు టీచర్ లేని పాఠశాలలకు ముందుగా కేటాయిస్తారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు రెండో ప్రాధాన్యమిస్తారు. రెండు లేక అంతకంటే ఎక్కువ ఎస్జీటీ పోస్టులు మంజూరై ప్రస్తుతం ఒక టీచర్‌తో నడుస్తున్న స్కూళ్లకు కేటాయించనున్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం




నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

శ్రీకాకుళం (సందేశం టైమ్స్) జూన్ 21: మునిసిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆ సంఘ గౌరవాధ్యక్షుడు పి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కల్యాణి అప్పలరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగర పాలకసంస్థ కార్యాలయం వద్ద ఆ సంఘ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగర పంచాయతీలు, మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలన్నారు. జనాభా కు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు.

# యొగాతో ఆరోగ్యం

యోగాసనాలు వేస్తున్న విద్యుత శాఖ ఎస్ఈ, ఉద్యోగులు

విద్యుత శాఖ ఎస్ఈ ఉమాపతి



కల్లూరు,(సందేశం టైమ్స్)జూన్ 21: ప్రతి రోజు యోగా చేస్తే ఆరోగ్యం గా ఉంటారని కర్నూలు విద్యుతశాఖ ఎస్ఈ ఎం.ఉమాపతి అన్నారు. నగరంలోని విద్యుతభవన ఆవరణలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నద్ధత కార్యక్రమంలో భాగంగా యోగా గురువు పెరుమాళ్ల సత్తయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులకు అభ్యాసనం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మే 21 నుంచి జూన 21 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుకుంటున్నామని ఎస్ఈ తెలి పారు. టెక్నికల్ ఏఈ ఓబులేసు, కనస్ట్రక్షన ఈఈ మహేశ్వరరెడ్డి, కర్నూలు టౌన డివిజన ఈఈ టి.శేషాద్రి, లత, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలకు సంప్రదాయ దుస్తుల్లో రావాలి



- మాట్లాడుతున్న ఈవో కేఎన్‌వీడీ ప్రసాద్
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6వరకు ప్రత్యేక దర్శనాలు
- ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిందే
- ఆదిత్యాలయ అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణే లక్ష్యం
- కార్యనిర్వహణాధికారి కేఎన్‌వీడీ ప్రసాద్

అరసవల్లి, (సందేశం టైమ్స్) జూన్ 21: ప్రత్యేక పూజలకు భక్తులు సంప్రదాయ దుస్తుల్లోనే రావాలని అరసవల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎన్‌వీడీ ప్రసాద్ అన్నారు. ఆలయం అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామన్నారు. అరసవల్లిలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. భక్తులకు మరిన్ని సేవలను అందించనున్నట్లు తెలిపారు. 'ప్రస్తుతం మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే స్వామి ప్రత్యేక దర్శనానికి అనుమతి ఉంది. ఇకపై ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక దర్శనాలకు అనుమతిస్తాం. రూ.100, రూ.300 టిక్కెట్లపై గర్భగుడిలోకే అనుమతిస్తాం. ఆదివారం మాత్రం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి మాత్రమే భక్తులకు అంతరాలయ దర్శనం కల్పిస్తాం. క్షీరాభిషేకం, స్వామి కల్యాణం, ప్రత్యేక సేవలకు హాజరయ్యే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తుల్లోనే రావాలి. పురుషులు పంచె, చొక్కా ధరించాలి. స్త్రీలు చీర లేదా చుడీదార్ ధరించాలి' అని ఈవో సూచించారు. 'ఉద్యోగులు సమయాపాలన పాటించాల్సిందే. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డోలు వాయిద్యకారుడికి రూ.500 జరిమానా, షోకాజ్ నోటీసు జారీ చేశాం. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా కఠినచర్యలు తప్పవు' అని ఈవో హెచ్చరించారు. 'ఇంద్రపుష్కరిణిని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఇందులో భాగంగానే ఇంజనీరింగ్ సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకున్నాం. త్వరలోనే ఇంజనీరింగ్ సిబ్బంది ఆలయానికి రానున్నారు. గతంలో వేసిన టెండర్లు రద్దయ్యాయి. అంచనాలు మళ్లీ రూపొందించి.. టెండర్లు పిలిచి.. పుష్కరిణి అభివృద్ధి పనులు చేపడతాం. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపడతాం. విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదించి.. సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తాం. నాయకులు, అధికారులు, భక్తులు, అర్చకుల సహాయంతో ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామ'ని ఈవో తెలిపారు.

# క్యాబినెట్ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

కేంద్ర, కార్మిక సంఘాల డిమాండ్




కర్నూలు(సందేశం టైమ్స్) జూన్ 21: పని గంటలు పెంచి కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్లకు ఊడిగం చేసే తెలుగుదేశం పార్టీ క్యాబినెట్ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. క్యాబినెట్ నిర్ణయాలకు వ్యతి రేకంగా కేంద్ర, కార్మిక సంఘాల పిలుపుమేరకు కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు బి.వెంకటేష్, సీఐటీయూ నగర కార్యదర్శి విజయ్ అధ్యక్షతన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎండి.అంజిబాబులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసింద న్నారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు కూటమి ప్రభుత్వం తన క్యాబినెట్ సమావేశంలో ఎనిమిది గంటల పనివిధానాన్ని 10 గంటలు, 12 గంటలుగా మార్చి కార్మికుల కడుపులు కొట్టేందుకు ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా రికార్డుల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపించారని అన్నారు. కార్యక్రమంలో ఐఎనటీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, ప్రభుదాసు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

# కార్వేటినగరలో ఘనంగా అంతర్జాతీయ యోగా



కార్వేటినగరం(సందేశం టైమ్స్) జూన్ 21: కార్వేటినగరం ఆర్కేఎస్ఆర్ ప్రభుత్వ హై స్కూల్ నందు శనివారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించరు. ఈ కార్యక్రమన్నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్వేటినగరం మండలం ఎంపిడిఓ చంద్రమౌళి మండల స్పెషల్ ఆఫీసర్ ,కార్వేటినగరం మండలం ఫారెస్ట్ రేంజర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోకి యోగాని తీసుకుని వెళ్లి 11 వ అంతర్జాతీయ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్కూల్ కమిటీ చైర్మెన్ షేక్ సందాని మాట్లాడుతూ యోగా శరీర ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు శక్తిని పెంచుతుందని, జీవన శైలిలో సమతుల్యతను ఏర్పరుస్తుంది,మనమందరం యోగాను జీవనంలో భాగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. హొ కార్యక్రమంలో ఆర్కేఎస్ఆర్ హెచ్ ఎం.కోటేశ్వర రావు,స్కూల్ కమిటీ చైర్మెన్ షేక్ సందాని,యోగా గురువు పి.డి.లు మాండవ్య, అరుణ ,ఉపాధ్యాయులు ఉమాశంకర్ ,రమేష్ ,వేణు గోపాల్ ,జవహరి బేగం ,నిర్మల నిరంజని, పలువురు ఉపాధ్యాయులు, పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు..

# కాశీలో వృద్ధ దంపతుల ఆత్మహత్య

కాళ్ల, (సందేశం టైమ్స్)జూన్ 21: శివుడి సన్నిధిలోనే మరణం పొందాలని భావించారా దంపతులు. అను కున్నట్లుగానే వారు వారాణసి వెళ్లి మానస సరోవర్ ఘాట్ వద్ద బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాళ్ల మండలం వేంపాడుకు చెందిన వృద్ధ దంపతులు వీరమల్లు గంగారావు(75), అప్పా యమ్మ(70). వారి కుమారుడు, ఇద్దరు కుమార్తెలకు వివాహాలు కావడంతో వేర్వేరు ప్రాంతాల్లో ఉంటు న్నారు. ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, కుటుంబ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని చెబుతారు. ఎప్పటి నుంచో కాశీకి వెళ్లాలని ఉందని, అక్కడే శేష జీవితం గడుపుతూ శివైక్యం చెందాలని వారు ఇటీవల బంధువులు, స్నేహితుల వద్ద చెబుతుండేవారు. 16 రోజుల క్రితం కొంతమంది యాత్రికులతో కాశీ వెళ్లారు. ఇన్ని రోజులు గడిచినా రాకపోయే సరికి రాత్రి పెద్ద కుమార్తె తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో తమకు ఇక్కడ బాగానే ఉందని, ఇక్కడే ఉండిపోతామని చెప్పారు. గంటకుపైగా పిల్లలు, మనుమల తో సంతోషంగా మాట్లాడారు. ఇది జరిగిన కాసేపటికే మానస సరోవర్ ఘాట్‌లో పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006